# బహ్వృచోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

బహ్వృచోపనిషత్తు ఋగ్వేదంలో ఒక భాగము. దీని నిడివి చాలా తక్కువ. ఇది చాలా చిన్న ఉపనిషత్తు. ఇందులో తొమ్మిది లేక పది మంత్రాలు ఉంటాయి. అవికూడా చిన్నచిన్న వాక్యాలుగా కూర్చబడినాయి. ఈ ఉపనిషత్తును పారాయణం చేయడానికి ఐదు నిమిషముల సమయం సరిపోతుంది. అంత చిన్నది. ఇందులోని మంత్రం ఇటు శ్లోకరూపంలోనూ కాక అటు ఋక్ రూపంలోనూ కాక మధ్యస్థంగా ఉంటుంది. ఇందులోని మంత్రములకు ఛందోవ్యవస్థ కనిపించదు.

**బహ్వృచోపనిషత్తులోని విషయము**

ఋగ్వేదాంతర్గతమైన ఈ బహ్వృచోపనిషత్తులో ఆదిపరాశక్తికి సంబంధించిన విషయం ఉపదేశించబడింది. ఇపుడు మనం చూస్తున్న ఈ సకల చరాచరజగత్తు సృష్టింపబడడానికి ముందు ఆ దేవి మాత్రమే సృష్టిలో ఉండేదట. ఆమెయే ఈ జగదండాన్ని సృష్టించిందట. బ్రహ్మ, విష్ణు, రుద్ర, మరుద్గణాలు, గంధర్వులు, అప్సరసలు, కిన్నరులు, కింపురుషులు మొదలైన దేవాది గణముల వారంతా కూడా ఆ పరాశక్తిచేతనే సృష్టించబడినట్లు ఈ ఉపనిషత్తు తెలుపుతున్నది. ప్రపంచంలోని వారందరినీ సృష్టించి, వారికి అవసరమైన భోగ్య, భోజ్యవస్తువులనన్నింటినీ ఆవిడే సృష్టించిందట. అనేక కళలకు, విద్యలకూ ఆవిడే నెలవుగా ఉన్నదట.

## 2.1. శక్తి – చైతన్యము

పరాశక్తిని గురించి తెలియజేసే ఈ ఉపనిషత్తులో జడమైన ఈ కనిపిస్తున్న ప్రకృతిని సృష్టించడమే కాక, అటువంటి జడప్రకృతిలో శక్తిని, చైతన్యాన్నీ కూడా ఆ పరాశక్తే నింపుతున్నదట. ప్రపంచమంతా ఆమె వ్యాపించి ఉన్నదట. ప్రాణుల

శరీరములయందు శక్తిరూపిణిగా ఆవిడ సంచరిస్తూ వారిని సంచరింపజేస్తున్నదట. సర్వదేశ, సర్వకాల, సర్వవస్త్వంతరములయందు లీనమై ఉండుటచేత ఆమె మహాత్రిపురసుందరిగా పిలువబడుతున్నది. "సైవ పురత్రయం శరీరత్రయం వ్యాప్య, బహిరంతః అవభాసయంతీ, దేశకాల వస్త్యంతరసంగాతే, మహాత్రిపురసుందరీ వై ప్రత్యక్షితిః" అనే మంత్రం ఈ విషయాన్ని దృఢపరుస్తుంది.

## 2.2. పరాశక్తి – విద్యాస్థానం

ఈ బహ్వృచోపనిషత్తులో ప్రపంచంలోని విద్యలకు స్థానం ఆ పరాశక్తే అని తెలుపబడింది. అండజములు, స్వేదజములు, ఉద్భిజములు, జరాయుజములు అని ఈ జగత్తులోని ప్రాణులు బహువిధములు. దేవ, మనుష్య, తిర్యక్, స్థావర, జంగమాలుగా కూడా ప్రాణికోటి విభజించబడింది. ఐతే ఈ తెగలయందు అన్నీ లేక అందరూ సమాజంలో గుర్తింపును పొందలేరు. అందుకు కారణం అవిద్య. బ్రతకడానికి ఏదో ఒక పని చేసుకునే జ్ఞానం అందరికీ ఉండేదే, కానీ వారునూ ప్రత్యేకతను సాధించాలి. అంటే అందుకు వ్యక్తులు విశేషవిద్యలను పొందవలసి ఉంటుంది. అందులో రహస్యవిద్యలు, మర్మకళలు అనేకం ఉంటాయి. ఆసక్తికలవారు సద్గురువును ఆశ్రయించి, ఉపదేశాలను పొంది, సాధనచేసి ఆయావిద్యలనూ, ఆయాకళలనూ స్వాయత్తం చేసుకుని తమకంటూ ఒక ప్రత్యేకతను సమాజంలో ఏర్పరుచుకుంటారు. అదిగో అటువంటి విశేష విద్యలన్నీ ఆదిశక్తిని ఆలవాలంగా చేసుకుని, ఆమె అనుగ్రహాన్ని పొందిన వారికి ఆమె యొక్క ప్రసాదంగా అందుతాయి. అసలు ఆవిడకే విద్య, కళ అని పేర్లు కనిపిస్తాయి. "సైషా పరాశక్తిః సైషా శాంభవీవిద్యా, కాది విద్యేతి వా హాదివిద్యేతి వా సాదివిద్యేతి వా" అంటుంది ఉపనిషత్తు ఆమెను ఆఖ్యానిస్తూ.

## 2.3. శక్తి – పరబ్రహ్మతత్వము

ఈ ఉపనిషత్తు శాంభవీదేవినే ఆత్మగానూ, సత్యంగానూ, బ్రహ్మతత్వంగానూ, చిద్విద్యగానూ, అద్వితీయబ్రహ్మగానూ అభివర్ణిస్తుంది. ఆమెకాక మిగిలినదంతా

అనాత్మ, అసత్యము, అబ్రహ్మం అంటుంది. ఆమెనే "సత్–చిత్" గానూ, లోపలా బైటా ఆమె మాత్రమే ప్రవేశించి ఆమె మాత్రమే ప్రకాశిస్తున్నది అని స్తుతిస్తుంది. "ప్రజ్ఞానం బ్రహ్మ – అహం బ్రహ్మాస్మి – తత్వమసి – అయమాత్మా బ్రహ్మ – బ్రహ్మైవాహమస్మి – యోఽహమస్మి – సోఽహమస్మి – యోఽసౌ సోఽహమస్మి" మొదలైన మహావాక్యాలచేత ఆ యోగమాయయే చెప్పబడుతున్నది అని అంటుంది. ఆ యోగమాయే "శ్రీవిద్య – బాలాంబికా – మాతంగీ – స్వయంవర కళ్యాణీ – చాముండా – చండా – వారాహీ – తిరస్కరిణీ – రాజమాతంగీ – శుకశ్యామలా – లఘుశ్యామలా – అశ్వారూఢా – ప్రత్యంగిరా – ధూమరావతీ – సావిత్రీ – గాయత్రీ – సరస్వతీ – బ్రహ్మానందకళా, ఇలా అనేక నామాలతో పూజింపబడుతున్నదని కీర్తిస్తుంది ఈ ఉపనిషత్తు.

**ఉపసంహారము**

ఎంత కఠినమైన సాధనైనా దృఢదీక్షను బూని విశేషసిద్ధులను పొందాలనుకునే ఆసక్తిగల ఆస్తికులు ఈ ఉపనిషత్తును అధ్యయనం గురుముఖతః కనుక చేసి, నియతంగా శక్తితత్వాన్ని తెలుసుకుని, తపస్సు చేసినయెడల వారు సంసారధూళి ధూసరితమైన మాయను దాటి, అనుకున్నది సాధించి, ఆ జగదీశ్వరి కృపవలన సకలవిధ సౌఖ్యాలనొంది అంత్యమున ఆ శక్తిలోనే లీనం కాగలరనే రహస్యాన్ని తెలిపేదీ ఋగ్వేదీయ బహ్వృచోపనిషత్తు. ఇది బహ్వృచోపనిషత్సారము.

స్వస్తి

# బహ్వృచోపనిషత్

శ్లో. బహ్వృచాఖ్యబ్రహ్మవిద్యామహాఖండార్థవైభవమ్ ।
అఖండానందసామ్రాజ్యం రామచంద్రపదం భజే ॥

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనో మే వాచి ప్రతిష్ఠితమా
విరావీర్మ ఏధి వేదస్య మ ఆణీస్థః శ్రుతం మే మా ప్రహాసీర
నేనాధీతేనాహోరాత్రాన్సందధామ్యృతం వదిష్యామి సత్యం
వదిష్యామి తన్మామవతు తద్వక్తారమవత్వవతు మా ।
మవతు వక్తార । మవతు వక్తారమ్ ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ బహ్వృచోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం**

దేవీ హ్యేకాగ్ర ఆసీత్ । సైవ జగదండమసృజత్ ।
కామకలేతి విజ్ఞాయతే । శృంగారకలేతి విజ్ఞాయతే ॥ ॥ 1 ॥

తస్యా ఏవ బ్రహ్మా అజీజనత్ । విష్ణురజీజనన్ ।
రుద్రోఽజీజనత్ । సర్వే మరుద్గణా అజీజనన్ ।
గంధర్వాప్సరసః కిన్నరా వాదిత్రవాదినః సమంతాదజీజనత్ ।
భోగ్యమజీజనత్. సర్వమజీజనత్ । సర్వం శాక్తమజీజనత్ ।
అండజం స్వేదజముద్భిజ్జం జరాయుజం యత్కించైతత్ప్రాణి
స్థావరజంగమం మనుష్యమజీజనత్ ॥ ॥ 2 ॥

సైషా పరా శక్తిః । సైషా శాంభవీ విద్యా
కాదివిద్యేతి వా హాదివిద్యేతి వా సాదివిద్యేతి వా ।
రహస్యమోమోం వాచి ప్రతిష్ఠా ॥ ॥ 3 ॥

సైవ పురత్రయం శరీరత్రయం వ్యాప్య బహిరంతరవభాసయంతీ
దేశకాలవస్త్వంతరసంగాన్మహాత్రిపురసుందరీ వై ప్రత్యక్చితిః ॥ ॥ 4 ॥

సైవాత్మా తతోఽన్యమసత్యమనాత్మా । అత ఏష
బ్రహ్మసంవిత్తిర్భావాభావకలావినిర్ముక్తా
చిద్విద్యాఽద్వితీయబ్రహ్మసంవిత్తిః సచ్చిదానందలహరీ
మహాత్రిపురసుందరీ బహిరంతరనుప్రవిశ్య స్వయమేకైవ విభాతి ।
యదస్తి సన్మాత్రం । యద్విభాతి చిన్మాత్రం । యత్ప్రియమానందం
తదేతత్సర్వాకారా మహాత్రిపురసుందరీ । త్వం చాహం చ సర్వం
విశ్వం సర్వదేవతా ఇతరత్ సర్వం మహాత్రిపురసుందరీ । సత్యమేకం
లలితాఖ్యం వస్తు తదద్వితీయమఖండార్థం పరం బ్రహ్మ ॥ ॥ 5 ॥

పంచరూపపరిత్యాగాదస్వరూపప్రహాణతః ।
అధిష్ఠానం పరం తత్త్వమేకం సచ్ఛిష్యతే మహత్ ॥ ఇతి ॥ ॥ 6 ॥

ప్రజ్ఞానం బ్రహ్మేతి వా అహం బ్రహ్మాస్మీతి వా భాష్యతే । తత్త్వమసీత్యేవ
సంభాష్యతే । అయమాత్మా బ్రహ్మేతి వా బ్రహ్మైవాహమస్మీతి వా ॥ ॥ 7 ॥

యోఽహమస్మీతి వా సోహమస్మీతి వా యోఽసౌ సోఽహమస్మీతి వా
యా భాష్యతే సైషా షోడశీ శ్రీవిద్యా పంచదశాక్షరీ
శ్రీమహాత్రిపురసుందరీ బాలాంబికేతి బగలేతి వా మాతంగీతి
స్వయంవరకల్యాణీతి భువనేశ్వరీతి చాముండేతి చండేతి
వారాహీతి తిరస్కరిణీతి రాజమాతంగీతి వా శుకశ్యామలేతి వా
లఘుశ్యామలేతి వా అశ్వారూఢేతి వా ప్రత్యంగిరా ధూమావతీ
సావిత్రీ గాయత్రీ సరస్వతీ బ్రహ్మానందకలేతి ॥ ॥ 8 ॥

ఋచో అక్షరే పరమే వ్యోమన్ । యస్మిన్ దేవా అధి విశ్వే నిషేదుః ।
యస్తన్న వేద కిమృచా కరిష్యతి ।
య ఇత్తద్విదుస్త ఇమే సమాసతే । ఇత్యుపనిషత్ ॥ ॥ 9 ॥

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనో మే వాచి ప్రతిష్ఠితమా
విరావీర్మ ఏధి వేదస్య మ ఆణీస్థః శ్రుతం మే మా ప్రహాసీర
నేనాధీతేనాహోరాత్రాన్సందధామ్యృతం వదిష్యామి సత్యం
వదిష్యామి తన్మామవతు తద్వక్తారమవత్వవతు మా ।
మవతు వక్తార । మవతు వక్తారమ్ ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి బహ్వృచోపనిషత్తు సమాప్తః**